aglasem.com

FOR KARNATAKA CLASS 10 PREPARATION

Karnataka SSLC Model Question Paper 2027 for Telugu First Language (Paper 4)

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 10	2027	Sample Paper	Telugu

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯ ನಿರ್ಣಯ ಮಂಡಳಿ

6ನೇ ಅಡ್ಡರಸ್ತೆ ಮಲ್ಲೇಶ್ವರಂ ಬೆಂಗಳೂರು- 560003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

6th Cross, Malleshwaram, Bengaluru – 560 003

2026-27 ರ ಎಸ್. ಎಸ್. ಎಲ್. ಸಿ ಮಾದರಿ ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆ-4

S.S.L.C. MODEL QUESTION PAPER - 4 : 2026 - 27

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು

Subject : First Language — TELUGU

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ: 04-L **Subject Code : 04L**

ಸಮಯ: 3-15 ನಿಮಿಷಗಳು] [Time : 3 Hours 15 Minutes

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು: 100] [Max. Marks : 100

విద్యార్థులకు సాధారణ సూచనలు:

1. ఈ ప్రశ్న పత్రిక 45 ప్రశ్నలు కలిగియున్నది.
2. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
3. కుడివైపు మార్జిన్ లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్టపు అంకములు/ మార్కులను సూచించును.
4. ప్రశ్న పత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ట సమయాన్ని ప్రశ్నపత్రిక పై భాగంలో సూచించడం అయినది.అందులో ప్రశ్న పత్రిక చదవడానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కలిగి యున్నది.

I కింది ప్రశ్నలకు దిగువ నాలుగు జవాబులు ఇవ్వబడినవి. సరియైన జవాబును క్రమాక్షరంతోపాటు రాయండి 6x1=6

1) పంచాంగం -ఇది ఈ సంధి అగును

ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) గుణ సంధి సి)వృద్ధి సంధి డి) అకార సంధి

2) కౌరవ పాండవులు -ఇది ఈ సమాసమగును

ఎ) ద్విగు బి) ద్వంద్వ సి) తత్పురుష డి) కర్మధారయ

3 అటవీ, నీరు- వీటికి నానార్థములనిచ్చు పదం

ఎ) వనం బి) ధనం సి) మనం డి) అడవి

4) కొరకు, కై -ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

ఎ) ప్రధమ బి)ద్వితీయ సి)తృతీయ డి)చతుర్థి

5) ఆ, ఈ, ఏ, లను ఇలా పిలుస్తారు

ఎ)త్రికములు బి) వృద్ధులు సి) గుణములు డి) పరుషములు

6) కైకేయి, కౌసల్య, సుమిత్ర, ద్రౌపది ,గుంపుకు చెందిన పదాన్ని గుర్తించండి

ఏ) కైకేయి బి)కౌసల్య సి)సుమిత్ర డి)ద్రౌపది

II కింది వాటికి పద సంబంధాలు రాయండి 4 x 1 = 4

7)విశేషణము= గుణములను తెలుపును: అవ్యయము:----------

8)అవగాహనము :అవగాహన ;సరసి- .....

9)అమృతముx విషం: సత్యంx .....

10) రాక్షసులు- రక్కసులు: బ్రహ్మ- .....

IIIక్రింది వానికి ఒక వాక్యంలో జవాబులు రాయండి 7+1=7

11)గంగా స్నానం ఎలాంటిది?

12)అంధకారంలో దీపం ఎలాంటిది?

13) పొదుపు అవసరం ఎలాంటిది ?

14)కల్పనా చావ్లా ఎక్కడ జన్మించింది?

15)ఇన్ఫోసిస్ అధినేత ఎవరు?

16)రేపు మీద చూపు ఉన్నది ఎవరికి ?

17)తండ్రి సుఖం కోసం జీవితాంతం బ్రహ్మచారిగా గడిపిన వ్యక్తి ఎవరు?

IVకింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి

10 x 2= 20

18)ఎలాంటి వ్యక్తి మితవ్యయాన్ని పాటించగలడు?

19)చిన్న వ్యాపారికి వాణిజ్యవేత్తకు మధ్య తేడాలను తెల్పండి

20)సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?

21సామెతల రకాలను తెలిపి వాటికి ఉదాహరణలు ఇవ్వండి

22)అక్కడ నిర్వాహకులే పెట్టారట ఎందుకు?

23ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు?

24హంపి ఎలా కనబడుతోంది?

25)ఇరులు నరులకు ఏ విధంగా మరలు కల్పిస్తాయి?

26 కర్ణుని మాటలు విని కుంతీదేవి ఏమని పలికింది?

27)మమకారం పాఠ్యభాగమును రచించినది ఎవరు? ఆయన ఏ శతాబ్దానికి చెందినవాడు ?

Vకింది కవుల కాలము బిరుదము మరియు రచనలు తెలపండి 2x3=6

28)దేవులపల్లి రామానుజరావు

29) ఎర్రాప్రెగ్గడ

VI కింది పద్యపాదమునకు గణ విభజన చేసి యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము 1x3=3

30) ద్వి త వనంబు నట్టి సుఖవాసము గోవులకెందులేదు ధా

VII కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి 1 x3=3

31)సీత గీత వలె అందంగా నృత్యం చేసింది

VIII కింది సామెతల్లో ఒకదానిని వివరించండి 1x3=3

32)భక్తి కలుగు కూడు పట్టడైనను చాలు

లేదా

పేదవాని కోపం పెదవికి చేటు

IX కింది సందర్భాలను వివరించండి 6x 3 =18

33) ప్రకటించి చెప్పె ద బాటించి వినుడు

34) అన్యోన్యమైత్రి బొధలు నట్టి తెరగు నడుప వలయు

35)కన్నులు నీటితోడ కులకంబగుచున్ భవన్ముఖాబ్జమున్

36)పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది

37)ఈ రెండు సంకలనాలు ఆయనలోని దేశీయతకు ఉత్కృష్ట ఉదాహరణలు

38)గుణములే పూజా స్థానములు ప్రభూ!

X కింది పద్య సారాంశాన్ని రాయండి 1x4=4

39)చై త్రోత్సవములో వసంతములాడు

తిరు లక్ష్మి ఇంట నౌకరు సేద్యగాడు,

సౌఖ్యమ్ము వడ్డించి శాంతి దాహమిడి

ప్రగతి బెంచుచు తాను వస్తుండు గేహి!

X కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి 1x4 = 4

40)తనకున్ గాని ధనంబదేల.....

.....

.....

..... యాశాన సోమేశ్వరా!

(లేదా)

చదువది ఎంత గల్గిన .....

.....

.....

.....నేర్చునుటయ్య భాస్కరా!

XI కింది వానిలో ఏవేని రెండు ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులురాయండి 2 x 4=8

4 1)వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి

(లేదా)

ఆవు దూడకు చెప్పిన హితవచనాలను తెలపండి

42)కలహ కారణం పాఠ్యభాగ మాధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి

(లేదా)

కౌరవ పాండవుల నడుమ కలహానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి.

XIIIకింది గద్యాన్ని చదివి దిగివచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి

1x4=4 (2 +2)

43) మహాత్మా గాంధీ 2 10 1869వ సంవత్సరమున గుజరాత్ రాష్ట్రంలోని ఫోర్ బందర్ గ్రామంలో కరంచంద్ పుతలీ భాయి పుణ్య దంపతులకు జన్మించాడు. తల్లి శిక్షణ పొందిన గాంధీజీ చిన్నతనంలోనే దైవభక్తి వినయం విధేయత గల సుగుణాలను అలవర్చుకున్నాడు .ప్రాథమిక విద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ విద్యార్థిగా పేరు పొందాడు. ఇంగ్లాండ్ కి వెళ్లి లండన్ లో బారిష్టర్ పట్టా పొందాడు. స్వదేశానికి తిరిగి వచ్చి భారత జాతీయ కాంగ్రెస్కు నాయకత్వం వహించి అనేకసార్లు జైలుకు వెళ్లి శిక్షను అనుభవించాడు. సత్యం, ధర్మం .అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్య సమరంలో పాల్గొని సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయులతో పోరాడి రక్తపాతం లేకుండాభారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం తెచ్చాడు. భారతీయులందరినీ ఏకతాటిపై నడిపించి జాతిపితగా కీర్తింపబడ్డాడు దేశ ప్రజలందరూ గాంధీజీని బాపూజీ అని పిలుస్తారు.

ప్రశ్నలు

అ) జాతిపిత అని ఎవరిని అంటారు ఆయన ఏ ఏ మార్గాలను ఆయుధాలుగా చేసుకున్నాడు?

ఆ) గాంధీజీ ఎప్పుడు ఎక్కడ జన్మించాడు?

XIV కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి 1x5 = 5

44)నీవు చూసిన విహారయాత్ర విశేషాలు వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి

(లేదా)

మీ గ్రామానికి కావలసిన కనీస సదుపాయాలను గురించి మీ ఎమ్మెల్యే గారికి లేఖ రాయండి

XVకింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు ఉంచకుండా వ్యాసం రాయండి

1x5 = 5

45) విద్యార్థులు సంఘ సేవ

(లేదా)

దూరదర్శన్